# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 8 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 20 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు



### ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
### అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ
### జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం):** అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. విరీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం విరీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.



### ఎన్నికలు ఎప్పుడు వచ్చినా
## బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుంది
### కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తుపాను వేగంతో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం తెలంగాణ భవన్లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, చేవెళ్లకు త్వరలో ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ ఇరవై ఐదేళ్ల పండుగ తెలంగాణ ప్రజల ఇంటి పండుగ అని తెలిపారు. ఎన్టీఆర్ – టీడీపీ తర్వాత.. ఇరవై ఐదేళ్ల పాటు పార్టీని నడిపింది కేసీఆర్ మాత్రమేనని ఉద్ఘాటించారు. టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కొని కేసీఆర్ పార్టీ పెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. కేసిఆర్ తెలంగాణ కోసం కష్ట పడి 2001 లో డిల్లీ నీ సైతం వణికించి తెలంగాణ సాధించారన్నారు. ఒంటరిగా తెలంగాణ సాధించిన వ్యక్తి కేసీఆర్ అని గుర్తు చేశారు. కులబలం, ధనబలం లేకుండా కేసీఆర్ పార్టీని స్థాపించారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్కు హైదరాబాద్ నగరంలో గతంలో స్థలం ఇవ్వలేదని గుర్తుచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీకి ఇస్తే నాటి ప్రభుత్వం ..మిగతా 2లో

### 2025 చివర్లో భారత్‌లో
## మస్క్ పర్యటన




### ట్వీట్ చేసిన టెస్లా అధినేత

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం):** భారత్‌లో పర్యటించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ తెలిపారు. ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించనున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తనతో మాట్లాడటం గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎలాన్ మస్క్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. అయితే గతేడాది సాధారణ ఎన్నికలకు ముందే ఎలాన్ మస్క్ భారత్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ చివరి నిమిషంలో తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. అప్పట్లో ..మిగతా 2లో

## జేఈఈ మెయిన్‌లో మనోళ్లే నం.1

### అజయ్‌రెడ్డి, బనిబ్రతలకు ప్రథమ ర్యాంకు
### 24 మందికి 100 పర్సంటైల్
### అందులో తెలంగాణ నుంచి ముగ్గురు.. ఏపీ నుంచి ఒకరు
### అర్ధరాత్రి ర్యాంకులను వెల్లడించిన ఎన్‌టీఏ



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం):** జేఈఈ మెయిన్‌లో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు జాతీయస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు. బనిబ్రత మాజీ, వంగల అజయ్‌రెడ్డి 300కి 300 మార్కులు పొందటంతో ఇద్దరికీ ఒకే ర్యాంకు కేటాయించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మరో ఇద్దరికి కూడా ..మిగతా 2లో

### గుజరాత్‌లో బిజెపిని
## ఓడించి తీరుతాం
### కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం
### మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్



**అహ్మదాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతికస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న ప్పటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత ..మిగతా 2లో

## భావోద్వేగానికి గురైన హరీష్ రావు

### నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది
### అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా
### కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం



**సిద్దిపేట, ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం):** ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. ..మిగతా 2లో



## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు
### ఉరుములు, మెరుపులతో పడే ఛాన్స్

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో రానున్న రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు- చేసుకోనున్నట్లు- ..మిగతా 2లో

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుంది



మొదటి పేజీ తరువాయి...

ఆఫీసును ఖాళీ చేయించిందని ఆరోపించారు. హైదరాబాద్లో బీఆర్ఎస్ సూపర్ హిట్ అయిందని ఉద్ఘాటించారు. హైదరాబాద్ బయట కాంగ్రెస్ చేతిలో ప్రజలు మోసపోయారని అన్నారు. రేవంత్ రెడ్డి.. తన అన్న ఇల్లును ఎందుకు కూలగొట్టరని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చారని అన్నారు. 17నెలల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుదేలయిందని అన్నారు. పథకాలకు పైసలు లేవని.. లక్షన్నర కోట్లు పెట్టి మూసీ కడతానని రేవంత్ రెడ్డి ఇప్పుడు అంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్లో హైడ్రా, మూసీ,సెంట్రల్ యూనివర్సిటీ భూముల పేరుతో సీఎం రేవంత్రెడ్డి అరాచకాలు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ కృష్ణ జింకల కేసును ప్రస్తావిస్తూ.. ఒక్క జింకను చంపిన సల్మాన్ ఖాన్ను జైల్లో పెడితే.. మరి నాలుగు జింకలను చంపిన రేవంత్ రెడ్డిని ఏం చేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. సందట్లో సడేమియాలా బీజేపీ నేతలు అధికారం కోసం ఆశపడుతున్నారని చెప్పారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులపై ఒక్క మాట కూడా మాట్లాడరని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు.ఇద్దరు కేంద్రమంత్రులతో తెలంగాణకు ఎలాంటి ఉపయోగం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఇద్దరు కేంద్రమంత్రులతో తెలంగాణకు ఎలాంటి ఉపయోగం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. 17నెలల్లో తెలంగాణకు బీజేపీ చేసిన ఒక్క పైసా పని లేదని మండిపడ్డారు. పేరు చెప్పకుండా తాను ఒక బీజేపీ ఎంపీని అంటే గుమ్మడి కాయల దొంగల్లాగా అందరూ భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ను నమ్మి మొన్ననే మోసపోయాం.. ఈసారి బీజేపీని నమ్మితే మళ్లీ మోసపోతామని ప్రజలు భయపడుతున్నారని అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్గాంధీలపై ఈడీ ఛార్జ్ షీట్ పెడితే రేవంత్రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డిలది దృఢమైన బంధమని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో మోదీ ఎందుకు విచారణ చేయించడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. పొంగులేటి ఇంటిమీద ఈడీ రైడ్ జరిగితే దానిమీదా ఏవరూ మాట్లడరని, %ఎఖబ% అంశం, ఆర్ ఆర్ టాక్స్ తెలంగాణ నడుస్తోంది అని నేను చెప్తే సిబిఐ, ఈడి నీ పంపాలని అడిగితే ప్రధాని సప్పుడు లేదన్నారు.



## గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

మొదటి పేజీ తరువాయి...

రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.



## తెలంగాణలో రెండ్రోజులు వర్షాలు

మొదటి పేజీ తరువాయి...

తెలిపింది. ఈ నేపథ్యంలో ఈదురుగాలులు, వడగండ్ల వానలు కూడా కురిసే అవకాశముందని పేర్కొంది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో, నిన్నటితో పోలిస్తే నేడు వర్ష తీవ్రత కొంత తక్కువగానే ఉంటు-ందని 'తెలంగాణ వెదర్ మ్యాన్' అంచనా వేశారు. అయితే నగర పరిధిలోని ఘట్‌కేసర్, కీసర, దమ్మాయిగూడ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశముందని తెలిపారు. కాప్రా, సైనిక్‌పురి, నాచారం, మల్లాపూర్, ఈసీఐఎల్, చెర్లపల్లి, నారపల్లి, బోడుప్పల్, నేరేడ్‌మెట్, యాప్రాల్ వంటి ప్రాంతాల్లో వచ్చే రెండు గంటల్లో వర్ష ప్రభావం కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## 2025 చివర్లో భారత్‌లో మస్క్ పర్యటన

మొదటి పేజీ తరువాయి...

ఆయన మన పొరుగు దేశం చైనాలో పర్యటించారు. ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో సంభాషించారు. నూతన సాంకేతికత, ఆవిష్కరణలపై పరస్పరం సహకరించుకోవటంపై ప్రధానంగా చర్చించారు. ఈ రెండు రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతానికి భారత్ కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా చర్చించిన అంశాలపై ఇరువురు సమాలోచనలు జరిపారు. కాగా టెస్లా కార్లు భారతీయ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్న క్రమంలో ఎలాన్ మస్క్ భారత్‌కు వస్తున్నారు. అంతేకతాకుండా భారత్-అమెరికా మధ్య సుంకాల భారం తగ్గించుకునేందుకు ఇరు దేశాలు ట్రేడ్ అగ్రిమెంట్ కోసం ప్రయత్నిస్తున్నాయి. ఏప్రిల్ 21 నుంచి 24 వరకు యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మస్క్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ సంస్థలు భారత విపణిలో అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపిస్తోంది. దీనిలో భాగంగానే ఇప్పటికే షోరూమ్‌ల ఏర్పాటుకు సన్నాహాలు మొదలు పెట్టిన ఆ సంస్థ. భారత్ రోడ్లపై 'మోడల్' కారును పరీక్షిస్తోంది. తాజాగా ముంబయి-పుణె జాతీయ రహదారిపై ఈ కారు దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇదిలా ఉండగా స్టార్ లింక్ ప్రతినిధులు ఇటీవల వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చర్చలు జరిపారు. ప్రముఖ టెలికాం కంపెనీలైన ఎయిర్‌టెల్, జియో ఇప్పటికే స్టార్ లింక్ సేవల కోసం స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకున్నాయి. కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ఈ క్రమంలో మస్క్ పర్యటన ఆసక్తికరంగా మారింది.

## జేఈఈ మెయిన్‌లో మనోళ్లే నం.1

మొదటి పేజీ తరువాయి...

ఒకటో ర్యాంకు దక్కే అవకాశం ఉందని సమాచారం. ఈసారి వయసు కొలమానం తొలగించడంతో సమానమైన మార్కులు వచ్చిన వారికి ఒకటే ర్యాంకు కేటాయించారు. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) శుక్రవారం అర్ధరాత్రి ఫలితాలను వెల్లడించింది. మధ్యాహ్నం సవరించిన తుది కీని విడుదల చేసిన ఎన్‌టీఏ 19వ తేదీ నాటికి ర్యాంకులు విడుదల చేస్తామని ప్రకటించింది. చిత్రంగా 18వ తేదీ అర్ధరాత్రే వెల్లడించింది. ఈడబ్ల్యూఎస్ విభాగంలో కూడా అజయ్‌రెడ్డి ప్రథమ ర్యాంకు దక్కించుకున్నారు. అజయ్‌రెడ్డి సొంతూరు ఏపీలోని నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు. 9వ తరగతి నుంచి హైదరాబాద్‌లోనే చదువుతున్నారు. ఈసారి జనరల్ విభాగంలో కటాఫ్ ర్యాంకు 93.102 పర్సంటైల్‌గా నిర్ణయించారు. గత ఏడాది అది 93.236గా ఉంది. మొత్తం 14.75 లక్షల మంది పరీక్షలు రాశారు. జనరల్ విభాగంలో 93.102, ఈడబ్ల్యూఎస్- 80.383, ఓబీసీ-79.431, ఎస్సీ-61.15, ఎస్టీ-47.90 పర్సంటైల్ స్కోర్‌ను కటాఫ్‌గా నిర్ణయించారు. ఈ స్కోర్‌కు సమానం, అంతకంటే ఎక్కువ స్కోర్ పొందిన వారు మాత్రమే మే 18వ తేదీన నిర్వహించనున్న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత సాధిస్తారు. రెండు విడతల్లో కలిపి మొత్తం 24 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. తెలంగాణ నుంచి బనిబ్రత మాజీ, హర్ష్ ఎ.గుప్తా, అజయ్‌రెడ్డి ఉండగా...ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ ఉన్నారు.




## ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

### కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం): ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు- చేసుకోవాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.



## మంత్రులకు తప్పిన ప్రమాదం

హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం): మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపి మల్లు రవిలకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో మంత్రులు, ఎంపి భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చారు. ఆ సమయంలో వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతున్న సమయంలో హెలిప్యాడ్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్ ల్యాండ్ కోసం ఇచ్చిన సిగ్నల్ బుల్లెట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

## బిజెపితో లోపాయకారి ఒప్పందం

### కెటిఆర్‌పై మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శలు



హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం): కేసుల నుంచి తప్పించుకునేందుకే భాజపాతో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే బిజెపి, బిఆర్ఎస్ కార్యాచరణ ఒకేలా ఉంటోందన్నారు. అక్రమాలపై చర్యలు తీసుకోకూడదనే ఉద్దేశంతోనే మోదీకి కేటీఆర్ దాసోహమయ్యారని ఆరోపించారు. భారాస బలహీనత వల్లే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, పదేళ్లపాటు మోదీ తీసుకున్న నిర్ణయాలన్నింటికీ ఆ పార్టీ మద్దతిచ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారాస నాయకురాలు కవితను మద్యం స్కామ్ నుంచి కాపాడుకోవడానికి భాజపాకి ఊడిగం చేశారని దుయ్యబట్టారు. భాజపాకి కట్టు బానిసలా కేటీ-ఆర్ పని చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాని గెలిపించాలని ఆయన తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. ఇటవలి పరిణామాలు గమనిస్తే వారిమధ్య ఉన్న బంధం తెలుసుకోవచ్చన్నారు. ఇరు పార్టీలది ఒకటే ఎజెండా అని అన్నారు.

## భావోద్వేగానికి గురైన హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి...

నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.




## 'నిమ్స్' అత్యవసర వైద్య విభాగంలో అగ్ని ప్రమాదం

హైదరాబాద్: పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి అత్యవసర వైద్య విభాగంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఐదో అంతస్తులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. కిటికీల నుంచి దట్టమైన పొగలు బయటకు రావడంతో అక్కడున్నవారు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలికి చేరుకొని మంటలు అదుపు చేశారు. ఐదో అంతస్తులో రోగులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఆస్పత్రిలో అగ్ని ప్రమాదంపై డైరెక్టర్ డా.బీరప్ప స్పందించారు. "సాయంత్రం 4.30 సమయంలో ఐదో అంతస్తు ఆడిటోరియంలో షార్ట్ సర్క్యూట్‌తో చిన్నపాటి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ముందు జాగ్రత్త చర్యగా నాలుగో అంతస్తులో మేమే కావాలని విద్యుత్ సరఫరా నిలిపేశాం. ఈ ఫ్లోర్‌లోని రోగులను వేరే వార్డుకు షిఫ్ట్ చేస్తున్నాం. అగ్ని ప్రమాదం జరిగిన చోట రోగులు ఎవరూ లేరు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని తెలిపారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో నీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి: బీజేపీ



ధర్నాలో పాల్గొని ప్రసంగిస్తున్న పంతంగి ఆ భూపాల్ గౌడ్



జలమండలి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మీ కి వినతి పత్రం అందచేస్తున్న బీజేపీ నాయకులు



ఖాళీ కుండలతో నిరసన తెలుపుతున్న కార్పొరేటర్ ఎం సంగీత గౌరీశంకర్

బుద్వేల్, ఏప్రిల్19(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న భూములు అమ్మితే తెలంగాణ ప్రభుత్వం నడుస్తుందని, అలాంటి రాజేంద్రనగర్ లోనే తాగునీటికి కటకట ఉందని, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని బీజేపీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడు పంతంగి రాజూపాల్ గౌడ్ ఆరోపించారు. రాజేంద్రనగర్ సర్కిల్ లోని రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవుపల్లి, సులేమాన్ నగర్, శాస్త్రీపురం డివిజన్లలో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్ అధ్యక్షతన శనివారం బుద్వేల్ లో గల రాజేంద్రనగర్ డివిజన్ జలమండలి కార్యాలయం ముందు కాళీ కుండలతో ధర్నా నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జంట జలాశయాలు ఉన్నాయని, ఎన్నో చెరువులు, కుంటలు ఉ న్నప్పటికి తాగునీటి ఇబ్బందులు ఉన్నాయన్నారు. చెరువులు, కుంటలు చాలా వరకు కబ్జా అయ్యాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో దొంగల ప్రభుత్వం నడుస్తుందని, అందుకే అర్ధరాత్రి వేళ త్రాగునీటి సరఫరా చేస్తున్నారని పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ లో దోచుకో.... దాచుకో అన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రజలు సమస్యలతో అల్లాడుతుంటె ముఖ్యమంత్రి, మంత్రులు విదేశాలకు వెళుతున్నారని, వారి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు తేవడానికి వెళ్లడం లేదని, దోచుకున్నది దాచుకోవడానికే వెళుతున్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళ తీయించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే తయారైందన్నారు.

**సమస్యలు పట్టని ఎమ్మెల్యే :**

రాజేంద్రనగర్ ఎమ్మెల్యేకు ప్రజా సమస్యల మీద సోయిలేదని, ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీలోకి వెళ్లడమే ఆయన పనిగా పెట్టుకున్నారన్నారు. అభివృద్ధి కోసమే పార్టీలు మారుతున్నానని చెబుతున్న ఎమ్మెల్యే తాను అభివృద్ధి చెందడానికే పార్టీలు మారుతున్నారన్నారు తప్ప అభివృద్ధిపై ఆయనకు చిత్తశు ద్ధి లేదన్నారు. టీడీపీ లో గెలిచి టీఆర్ఎస్ లోకి వెళ్ళారని, బీఆర్ఎస్ నుంచి గెలిచి తిరిగి కాంగ్రెస్ లోకి వెళ్లారని ఆరోపించారు. ప్రకాశ్ గౌడ్ పార్టీ మారడానికి బ్రీఫ్ కేసు, కం డువాలు రెడీగా పెట్టుకుని ఉంటారని ఎద్దేవా చేశారు. రాజేంద్రనగర్ లో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ గెలవడం దురదృష్టకరమని, ఆయన కు మైనారిటీలు ఓట్లు వేస్తుండటంతోనే గెలుసు న్నాడన్నారు. ఇది ఆయనే స్వయంగా చెప్పుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. తెలంగాణ లో రాబోయే రోజులలో ఏర్పడే ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితేనే తెలంగాణ లో ఉన్న సమస్యలు పరిష్కారమౌతాయన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో నీటి సరఫరా అయ్యే సమయంలో అధికారులు బస్తీలలో పర్యటించి 24 గంటలలోపు సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో జలమండలి కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు.

**సమస్యను పరిష్కరించకుంటే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం : బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

ఎండా కాలం ప్రారంభం కాకముందే నీటి సమస్యలు ఏర్పడ్డాయని, ఈ సమస్య రాజేంద్రనగర్ సర్కిల్ లోనే కాదని, గండిపేట్ మున్సిపల్ కార్పోరేషన్, మణికొండ మున్సిపాలిటీలలో కూడా ఉం దని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. అపార్ట్ మెంట్ ల నివాసులు రూ. 5వేలు పెట్టి ట్యాంకర్లు కొంటున్నారని. ఈ సమస్యలను ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఇంటి ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

**లో ప్రెషర్ తో ఇబ్బందులు : అత్తాపూర్ కార్పోరేటర్ మోంద్ర సంగీత**

అత్తాపూర్ డివిజన్ లో మంచినీరు సరిగ్గా రావడం లేదని, లో ప్రెషర్ సమస్య తీవ్రంగా ఉం దని కార్పోరేటర్ మోంద్ర సంగీత అన్నారు. ఆమె కాళీ కుండ తో రాజేంద్రనగర్ జలమండలి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ధర్నాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేంరాజ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీదర్, కార్యదర్శి ఎం.కొమురయ్య, చేవెళ్ల పార్లమెం టు నాయకులు ఎన్. మల్లారెడ్డి. జోగి రవి, రాష్ట్ర నాయకులు జోగి రవి, కాడెం సుదాకర్, అడికె రాజు, రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలావుపల్లి డివిజన్ల అధ్యక్షులు గుంజ బాబురావు సులిగె వెంకటేశ్, అడికె జనార్దన్, రంగారెడ్డి జిల్లా నాయకులు నవారు మురళీధర్ రెడ్డి , ఎస్.విజయ్ కుమార్. డి.సత్యనారాయణ ముదిరాజ్, సూరెడ్డి వినయెడ్డి, బండారి బాలక్రిష్ట, పసుపుల సందీప్ ముదిరాజ్, పి.సంతుగౌడ్, బొమ్మ రాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన బాలకృష్ణను సన్మానిస్తున్న బస్తీ పెద్దలు

## ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు బాలక్రిష్ణకు ఘన సన్మానం

బుద్వేల్, ఏప్రిల్19(ప్రభాత ఉదయం): నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి శనివారం ఉద్యోగ విరమణ చేసిన బాలక్రిష్ణ ను విద్యార్థులు, ఉ పాధ్యాయులు, స్థానికులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. బాలక్రిష్ణ మాస్టారు సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు స్థానిక నాయకులు ఎస్.జైపాల్, పి.సుదాకర్ గౌడ్, జీఎం గట్టయ్య, సీహెచ్ క్రిష్ణాగౌడ్, సుదర్శన్ గౌడ్, దత్తు, క్రిష్ణా, కుమార్ యాదవ్, బాలాజీ. వెంకటేశ్, ఎర్వ కుమార స్వామీ, కొంపల్లి జగదీశ్, జి.శ్రీనివాస్, లావణ్య, సుజాత, ఉపాధ్యాయ సంఘం నాయకులు సదానందం, ప్రవీణ్ కుమార్, గోపాల్, సుదర్శన్ లు పాల్గొన్నారు.



ఆరాంఘర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న విశ్వ హిందు పరిషత్, భజరంగ్ దల్ నాయకులు

## పచ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

బుద్వేల్, ఏప్రిల్19 (ప్రభాత ఉదయం): పచ్చిమ బెంగాల్ లో హిందువులపై దాడులను అరికట్టాలని, ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు ఆరాంఘర్ చౌరస్తాలో పచ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.



గ్రామీణాభివృద్ధి పై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, సభ్యులతో సమావేశమైన ఎన్ ఐ ఆర్ డీ పీ ఆర్ ఉద్యోగులు

## ఎన్ఐఆర్డీపీఆర్‌కు కేంద్రం గ్రాంట్ ఇవ్వాలి ఉద్యోగులు

బుద్వేల్, ఏప్రిల్19(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్‌లో గల జాతీయ గ్రామీణాభివృద్ధి పం చాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్డీపీఆర్) కు ప్రతి సంవత్సరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మం త్రిత్వశాఖ ద్వారా కేటాయించే బడ్జెట్ ను యడావిదిగా కేటాయించేటట్లు చూడాలని ఆ సంస్థ ఉద్యోగులు కోరారు. శనివారం ఎన్ఐఆర్డీపీఆర్ ను సందర్శించిన పార్లమెంటు స్టాండింగ్ కమిటీ ఎంపీల బృందాన్ని ఆ సంస్థ అకాడమిక్ అసోసియేషన్, ఎంప్లాయిస్ అసోసియేషన్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి తమ విన్నపాలను తెలియజేశారు. ఎన్ఐఆర్డీపీఆర్ కు డైరెక్టర్ జనరల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, రిజిస్ట్రార్, ఫైనాన్స్ అడ్వయిజర్ నియామకాలను చేపట్టాలన్నారు. దేశంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్కరణలను అమలు చేయడం తో పాటు దేశ విదేశాలకు చెందిన గ్రామీణాభివృద్ధి నిపుణులకు శిక్షణ కార్యక్రమాలను ఇస్తున్న ఎన్ఐఆర్ డీ పీఆర్ కు ప్రతి సంవత్సరం ఇస్తున్న మాదిరిగానే ఈ ఆర్థిక సంవత్సరం కూడా రూ. 80 కోట్ల గ్రాంట్ ను కేటాయించాలన్నారు. దానికి పార్లమెంటు స్టాండింగ్ కమిటీ చైర్మన్ సప్తగిరి శంకర్ ఉల్కా నేతృత్వంలోని 10 మంది ఎంపీల బృందం సానుకూలంగా స్పందించినట్లు ఉద్యోగులు తెలిపారు.

**విశ్రాంత ఉద్యోగులను సంస్థ లోకి రానీయకుండ అడ్డుకున్న సెక్యూరిటీ సిబ్బంది**

గ్రామీణాభివృద్ధిపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు శనివారం ఎన్ఐర్డీపీఆర్ కు వచ్చారని తెలుసుకుని ఆ సంస్థ విశ్రాంత ఉద్యోగులు ఉ దయం 9గంటలకు సంస్థలోకి వెళ్లడానికి ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది పోలీసులతో కలసి అడ్డుకున్నారు. ఈ క్రమంలో పరమేశ్వర్ అనే విశ్రాంత ఉద్యోగికి బీపీ ఎక్కువై అస్వస్థతకు గురైనాడు. దీంతో పోలీస్ ఎస్కార్ట్ తో ఆయనను ఎన్ఐఆర్డీపీఆర్ హెల్త్ సెంటర్ కు తీసుకువెళ్లగా బీపీ 210 ఉన్నట్లు గుర్తి ంచిన వైద్యులు వైద్యసేవలను అందించారు. ఈ విషయాన్ని లోపల ఉన్న ఉద్యోగులు పార్లమెం టరీ స్టాడింగ్ కమిటీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన విశ్రాంత ఉద్యోగులను సంస్థలోనికి రానియ్యాలని సూచించారు. దీంతో విశ్రాంత ఉద్యోగులను సంస్థ లోకి రానిచ్చారు.



## మళ్ళీ రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### రాజా రమేష్, బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్

చెన్నూర్, ఏప్రిల్ 19. (ప్రభాత ఉదయం) :ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన నిర్వహించబోయే రజతోత్సవ సభను అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు పన్నినా కెసిఆర్ పై ప్రజలకున్న అభిమానాన్ని అడ్డుకోలేరని బీఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ అన్నారు. శనివారం రోజు ఛలో వరంగల్ వాల్ రైటింగ్, వాల్ పోస్టర్ కార్యక్రమాన్ని నిర్వహించి, సభను విజయవంతం చేయాలని రాజా రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. అబద్దపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతుల ఉసురు తీస్తున్నాడని, కాంగ్రెస్ సర్కార్ ఆకృత్యాలను ప్రజలే బొందపెట్టి మళ్ళీ బీఆర్ఎస్ పార్టీకే అధికారం కట్టబెడతారని ఆయన ఆకాంక్షిస్తూ, ఈ నెల 27న వరంగల్ కు లక్షలాదిగా ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని రాజా రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాధనబోయిన కృష్ణ, మంత్రి బాపు, అయిత సురేష్ రెడ్డి, మేడ సురేష్ రెడ్డి, బోగే భారతి, కొప్పుల రవీందర్, నయాబ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రధానమంత్రి పసల్ భీమా యోజన రైతులకు కాకుండ కంపెనీలకే లాభం చేకూరే విధంగా ఉంది

బుద్వేల్, ఏప్రిల్19(ప్రభాత ఉదయం): ప్రధానమంత్రి పసల్ భీమా యోజన పథకం ప్రైవేటు కంపెనీలకు లాభం చేకూరే విధంగా ఉందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. శనివారం రాజేంద్రనగర్ లో జరిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయం 116వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశాల అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాదానమిస్తు .. ప్రధానమంత్రి పసల్ భీమా యోజన కోసం సం వత్సరానికి రూ.28వేల కోట్ల ప్రీమియం కడితే రైతులకు కేవలం రూ. 7వేల కోట్లు మాత్రమే ఇచ్చారని నివేదికలు చెబుతున్నాయని గుర్తు చేశారు. తెలంగాణ లో ప్రతి ఎకరం భూమికి భీమా చేయడానికి మొదటి సారి రూ.3వేల కోట్లు అవుతుందని, ఆ తర్వాత సంవత్సరాలలో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే అవుతుందని ఈ పథకాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. తెలంగాణ రైతులకు ఇన్సూరెన్స్ ను కల్పించడానికి అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కం పెనీలతో కలసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఆత్మహత్య

బుద్వేల్, ఏప్రిల్19(ప్రభాత ఉదయం): అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి మైలార్దేవుపల్లి లో జరిగింది. వివరాలు ఈ విదంగా ఉ న్నాయి... మైలార్దేవుపల్లి కి చెందిన మల్లేశ్ యాదవ్ (35) గత ఆరు నెలలుగా టీబీ వ్యాధి తో బాద పడుతున్నాడు. దీంతో ఆయన త్రాగుడుకు అలవాటు పడి పోయాడు. టీబీ వ్యాధి తగ్గకపోవడంతో మనస్థాపానికి గురైన మల్లేశ్ యాదవ్ శుక్రవారం సాయ ంత్రం పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై ఓ కార్మికుడు మృతి

బుద్వేల్, ఏప్రిల్19(ప్రభాత ఉదయం): విద్యుద్ఘాతానికి గురై టైల్స్ పనిచేసే ఓ కార్మికుడు మరణించాడు. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నారు ... ఎల్బీ నగర్ ప్రాంతంలో నివాసం ఉ ండే ముఖేశ్ (40), స్నేహితుడు మనోజ్ తో కలసి బం డ్లగూడ ప్రాంతంలో టైల్స్ పనులు చేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం వర్షం కురువడంతో బం డ్లగూడ మహేశ్వరీ ఆయిల్ మిల్ వద్ద గల రోడ్డుపై వరదనీరు వచ్చి చేరింది. అక్కడ నుంచి మ ఖేశ్ తన ద్విచక్ర వాహనంను తోసుకుంటు వెళుతుండగా విద్యుత్ వైర్లు క్రింద పడి షాక్ కు గురైనాడు. ఈ ప్రమాదంలో ముఖేశ్ అక్కడిక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# రైతులకు నాణ్యమైన విత్తనాలు, శాస్త్రవేత్తలతో అవగాహన కార్యక్రమాలు




అకాడమిక్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

**వ్యవసాయ వర్శిటీ ఆద్వర్యంలో కార్యచరణ**

బుద్వేల్, ఏప్రిల్19(ప్రభాత ఉదయం): నాణ్యమైన విత్తనం – రైతుకు నేస్తం పేరిట జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని 12వేల రెవెన్యూ గ్రామాలలో గ్రామానికి ఐదుగురు రైతుల చొప్పున 40వేల మంది రైతులకు వరి, కందులు, పెసలు, మినుములు, జొన్న పంటలకు సంబంధించి నాణ్యమైన విత్తనాలు అందిస్తామని, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్శిటీ ఉ పకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం 116వ అకాడమిక్ కౌన్సిల్ సమావేశం శనివారం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అధ్యక్షతన రాజేంద్రనగర్ లో జరిగింది. అకాడమిక్ కౌన్సిల్ సమావేశం అనం తరం ఆయన మాట్లాడుతూ, యూరియా వాడకం, పురుగుమందుల సక్రమ వినియోగం, నీటి సమర్థ యాజమాన్యం వంటి 5–6 అత్యవసర సాగుకు సంబంధించిన అంశాలపై రైతులలో అవగాహన కల్పించడానికి మే 6వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు – అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటు ఒక్కో శాస్త్రవేత్త, బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థి, పీజీ విద్యార్థులతో కలసి వారానికి ఒక గ్రామం చొప్పున ఆరు వారాలలో ఆరు గ్రామాలు సందర్శిస్తారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో 300 మంది బోధన సిబ్బంది నియామకాలను చేపట్టడానికి ప్రభుత్వానికి రాయడం జరిగిందన్నారు. విదేశీ విద్యార్థులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు కల్పిం చాలని అకాడమిక్ కౌన్సిల్ లో నిర్ణయం తీసుకున్నామన్నారు. అందులో భాగంగా ముందుగా నే పాల్ కు చెందిన 10 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తామన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పీహెచ్ డీ చేసిన ప్రతి విద్యార్థికి నెలకు రూ.30వేల ఉపకార వేతనం ఇస్తు రెండేళ్ల పాటు విశ్వవిద్యాలయంలోనే పోస్టు డాక్టోరల్ అకాడమిక్ అప్రెంటిషిప్ చేసుకునే అవకాశం ఇస్తు విశ్వవిద్యాలయం వారి సేవలను వినియోగించుకుంటుందన్నారు. విశ్వవిద్యాలయాన్ని దేశంలోనే 10వ ర్యాంకుల జాబితాలో చేర్చడమే ఉద్దేశ్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. వర్శిటీ లో దీర్ఘ కాలంగా ఒకే చోట పనిచేస్తున్న అధ్యాపకులను, ఉద్యోగులను బదిలీ చేయాలని అకాడమిక్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఐసీఏఆర్ సంస్థలలో శాస్త్రవేత్తలుగా పనిచేసి పదవీ విరమణ పొందిన వారి సేవలను వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉ పయోగించుకోవడానికి నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, డీన్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీరాణి, డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ కేబీ ఈశ్వరీ, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డీన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డాక్టర్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.



జే ఈ ఈ మెయిన్స్ 2025లో టాపర్‌లుగా నిలిచిన రాజేంద్రనగర్ గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్ విద్యార్థులు

## జేఈఈ మెయిన్స్ ఫైనల్‌లో ప్రతిభ కనబరిచిన రాజేంద్రనగర్ గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్ విద్యార్థులు

బుద్వేల్, ఏప్రిల్19(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లో గల తెలంగాణ గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్ కు చెందిన 41 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ 2025 లో అర్హత సాదించారు. వారిలో ఏడుగురు 90 నుంచి 96 పర్సంటైల్ సాదించారు. 13 మంది విద్యార్థులు 80 నుంచి 90 లోపు పర్సంటైల్ సాదించారు. ఏడుగురు 71 వర్సంటైల్ నుంచి 79 పర్సంటైల్ సాదించారు. మరో 14 మంది 51 వర్సంటైల్ నుంచి 69 వర్సంటైల్ సాదించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.

**90 లోపు పర్సంటైల్ సాదించిన విద్యార్థులు**

రాజేంద్రనగర్ లోని గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్ లో చదువుతున్న వి.విశాల్ 96 పర్సంటైల్ సాదిం చి అందరి కంటే అగ్రగామిగా ఉన్నారు. భూక్యా నితిన్ నాయక్ 95 పర్సంటైల్, రమావత్ పవన్ కళ్యాణ్ 94 పర్సంటైల్, రమావత్ అరుణ్ 93 పర్సంటైల్, పుల్సం శశికిరణ్ 92 పర్సంటైల్, బానావత్ తరుణ్ 91 పర్సంటైల్, భూక్యా రాజ్ కుమార్ 90 పర్సంటైల్ సాదించారు. వీరిని గిరిజన ఐఐటీ స్టడీ సెంటర్ ప్రిన్సిపాల్ విజయరామిరెడ్డి తో పాటు అధ్యాపకులు అభినందించారు.

# నేడు గగన్ పహాడ్‌లో విద్యుత్ సరఫరాల అంతరాయం



రాజేంద్రనగర్, ఏప్రిల్ 19(ప్రభాత ఉదయం) గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోగల జై భవాని విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. పిలికాన్ రబ్బర్ విద్యుత్ ఫీడర్, మెట్రో మాల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శాతం రాయి పారిశ్రామిక ప్రాంతం, మెట్రో మాల్ వెనకవైపు, గగన్ పహాడ్ కొంత ప్రాంతం లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.




లయన్స్ చారిటబుల్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

## లైన్స్ క్లబ్ సేవలు నిస్వార్థమైనవి

వరంగల్, ఏప్రిల్ 19 ( ప్రభాత ఉదయం బ్యూరో): సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ నగరంలోని రెవెన్యూ కాలనీలో లయన్స్ చారిటబుల్ ఐ హాస్పిటల్ ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్ క్లబ్ సేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు. లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు కంటి ఆపరేషన్ సేవలు అందించడం హర్షనీయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. లయన్స్ చారిటబుల్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరిన్ని సేవలు విస్తృతం చేయాలని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, లయన్స్ స్థానిక ఇంచార్జ్ దీపక్ భట్టాచారి, అడ్వైజర్ వెంకటేశ్వరరావు లయన్స్ హాస్పిటల్ కోఆర్డినేటర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ వ్యవసాయ మార్కెట్ వరంగల్ ఏనుమాముల మార్కెట్

### పత్తి ,మిర్చి అమ్మకాలలో ఈ మార్కెట్ కు ఉత్తమ స్థానం





వరంగల్, ఏప్రిల్ 19 ( ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ ఎనుమాముల మార్కెట్ ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా కొనసాగుతుంది. ఈ మార్కెట్ మొదట్లో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో గేన్ మార్కెట్ గా నిర్వహించబడింది .మార్కెట్కు వచ్చే సరుకులు ఎక్కువగా ఉండటం వలన స్థలము సరిపోకపోవడంతో రెండు దశాబ్దాల క్రితం ఏనుమాములలో 117 ఎకరాలవిస్తీర్ణంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మార్కెట్లో సుమారు 400 మంది కమిషన్ ఏజెంట్స్ ,300 మంది కొనుగోలుదారులు, 800 మంది అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది, వేల మంది కూలీలతో నిత్యం మార్కెట్ రద్దీగా ఉంటుంది .ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి కాకుండా మహారాష్ట్ర ,సతీష్ గడ్ ,ఏపీ రాష్ట్రాల నుంచి కొనుగోలుదారులు ఇక్కడికి వచ్చి సరుకులు కొనుగోలు చేస్తారు, ముఖ్యంగా పత్తి, మిర్చి ప్రత్యేక గుర్తింపు పొందింది. మిర్చి పత్తి అమ్మకాలలో ఏనుమాముల మార్కెట్ ఎప్పుడు ఉత్తమ స్థానంలో ఉంటుంది. ఎంతవరకు వచ్చినా ఒక్కరోజు లోనే రైతులు తమ దిగుబడులను అమ్ముకొని వెళ్తుంటారు . అలాగే వరి, పల్లి, పసుపు, కందులు ,పెసలు, వివిధ రకాల ధాన్యాలు రైతులు పండించి తీసుకొని రావడం కొనుగోలుదారులు తీసుకొని వెళ్లడం జరుగుతుంది. అందుకే రాష్ట్రంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్కు ప్రత్యేక గుర్తింపు ఉంది. నిత్యం ఈ మార్కెట్ రైతులు వ్యాపారులతో కలకలాడుతుంది.

# అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుంది

### ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్




వరంగల్, ఏప్రిల్ 19 ( ప్రభాత ఉదయం బ్యూరో): రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజిపేట 48 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులూ కార్యకర్తలతో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా ఏఐసిసి కార్యదర్శి ,తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ , వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి , తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ విశ్వనాథన్ పెరుమాళ్ మాట్లాడుతూ బిజేపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా , అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి గ్రామంలో డివిజన్లో వార్డ్ లో పాదయాత్ర చేయాలనీ విశ్వనాథన్ పెరుమాళ్ అన్నారు.అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమిందని, జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాలని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ ఆశయలకు తగ్గట్టుగానే ఇక్కడ రాష్ట్రప్రభుత్వం విధి విధానాలను రూపొందిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బిసి కులగనన, ఎస్.సి. వర్గీకరణ బిల్లులు ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని పిలుపు నివ్వడం జరిగింది. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూపార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా , అంబెడ్కర్ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్పూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలనా సాగిస్తుందన్నారు. నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ,అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎం.ఎల్.సి. పుల్ల పద్మావతి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక కార్పొరేటర్ సర్తాజ్ బేగం, కార్పొరేటర్లు సయ్యద్ విజయశ్రీ రజాలి, జక్కుల రవీందర్ యాదవ్, మానస రాంప్రసాద్, రహీమున్నిస్సా బేగం, మిర్జా అజీజుల్లా బేగ్, మాజీ కార్పొరేటర్ అబూబకర్, తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, మానస మధు డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, స్థానిక డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, మాట్టేడ కుమార్, అరూరి సాంబయ్య,. ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజ్




వరంగల్ ,ఏప్రిల్ 19 (ప్రభాత ఉదయం బ్యూరో): ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేదలకు పెన్నిదని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. శనివారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలానికి సంబందించిన 49 మంది లబ్దిదారులకు రూ.15,22,500 , సీఎం రిలీఫ్ ఫండ్ ,97 మంది లబ్దిదారులకు 97 లక్షల 11వేల 252 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పర్వతగిరి మండల కేంద్రం లోని ఎమ్మార్వో కార్యాలయం నందు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా నూతన వధూవరులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందని అన్నారు. పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూ.బోనస్ అందిస్తూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. అలాగే పర్వతగిరి మండల పరిధి లోని జమాల్ పురం గ్రామంలో మొదటి విడతగా లక్ష రూపాయలు జమ కావడం జరిగిందన్నారు. పర్వతగిరి మండలం కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నిరుదోగ్య యువతకోసం రాజీవ్ యువ వికాసం పథకం రాష్ట్ర ప్రభుత్వం అమ్మల్లోకి తీసుకు వచ్చిందన్నారు. పర్వతగిరి మండలం లో ఇప్పటివరకు సుమారు 2500 వరకు అప్లికేషన్ వచ్చాయి అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న సుదూర ప్రాంతాల నుంచి నా దగ్గరికి రాకుండా నా డయల్ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి మీ సమస్య చెప్తే త్వరలోనే పరిష్కార దిశగా ముందుకు వెళ్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలో మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ మన వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, చౌటపల్లి , కల్లెడ పాక్స్ చైర్మన్ గొర్రె దేవేందర్, మనోజ్ గౌడ్, డైరెక్టర్లు, స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్ మండల, గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

వరంగల్ ,ఏప్రిల్ 19 ( ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ నందు నవచైతన్య గ్రామేక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని , కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఏడాదిన్నర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ మహిళలకు పెద్ద పీట వేస్తూ ముందుకు వెళ్తున్న గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారు. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు పండించిన ప్రతీ గింజనూ కొంటామని తెలిపారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కాల్ చేసి నా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి,మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు వినయ్, మాజీ ఎంపీటీసీ బోట్ల మహేంద్ర మండల, గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్-2025లో అత్తాపూర్ శ్రీ అభిదా జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




విద్యార్థులను అభినందిస్తున్న శ్రీ అభిదా కళాశాల యాజమాన్యం శ్రీ అభిదా టాపర్స్











బుద్వేల్, ఏప్రిల్ 19(ప్రభాత ఉదయం): జేఈఈ మెయిన్స్ -2025లో అత్తాపూర్ శ్రీ అభిధా జూనియర్ కళాశాల విద్యార్థులు ఘన విజయం సాదించారు. కళాశాల లో చదివిన 18మంది విద్యార్థులకు 90 పర్సంటైల్ కంటే అధిక మార్కులు వచ్చినట్లు కళాశాల చైర్మన్ ఎ.శ్రీనివాసవు, డీన్ రవికుమార్, ఆర్ కే లు తెలిపారు. కళాశాల కు చెందిన తుషీత్ శర్మ కు 99.36పర్సంటైల్, శరణ్య కు 99.28పర్సంటైల్, సాయి శ్రీనీల్ కు 99.04 పర్సంటైల్, కావ్యామృతకు 98.82 పర్సంటైల్, ఏఎస్ ధాన్యశ్రీ కి 98.28 పర్సంటైల్, ఎస్.రాహుల్ కు 97.72 పర్సంటైల్, దర్శిణీకి 96.70 పర్సంటైల్, షాకీర్ కు 96.44 పర్సంటైల్, నుశ్వంత్ కు 95.60 వర్సంటైల్, అఖిల్ కు 95.12 పర్సంటైల్, హితేష్ కు 94.82 పర్సంటైల్, చరణ్ సాయికి 94.06 పర్సంటైల్, శ్రీ మేదా కు 93.38 పర్సంటైల్, శశివర్షన్ కు 93.18 పర్సంటైల్, ఇమ్రాన్ కు 92.78 పర్సంటైల్ లాస్య ప్రియ కు 92.67 పర్సంటైల్, వి.రాజేశ్ లు 92.25 పర్సంటైల్ సాదించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వీరే కాకుండ అనేక మంది విద్యార్థులు 90 లోపు పర్సంటైల్ సాదించారన్నారు. ఎక్కువ పర్సంటైల్ సాదించిన విద్యార్థులకు. అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608